# హిరణ్యకరచాలనమ్

-దుత్తా దుర్గాప్రసాద్

ఆరోజు వెంకటేశం రిటైరయ్యాడు. మామూలు రిటయిరు కాదు- వియ్యారెస్సు!

వియ్యారెస్సంటే, ఇంకా నాలుగయిదేళ్ళు సర్వీసు ఉన్నా ఫుల్లుగా జీతం ఇచ్చి, పూలదండలేసి పంపేయడం. అయితే రావలసిన డబ్బంతా రావడానికి వారం రెండు వారాలు పడుతుంది. నిజానికి ఆ నెల జీతం కూడా రాదు - తర్వాత ఇస్తామంటారు. కంటి తుడుపుగా ఒక ఐదువందలకి చెక్కు ఇచ్చి పంపేస్తారు.

జీయంగారు స్వయంగా వచ్చి అందరినీ పలకరించి చేతిలో చెక్కేసి, సెలవు బాబూ, అని ప్రేమగా సాగనంపేశారు. జియ్యంగారు ఆరోజు అచ్చం జియ్యరుస్వామిలా కనిపించారు తనకి. మెళ్ళో దండేసి, షేక్ హాండిచ్చి, భుజంమీద చేయేసి పంపాడు.

షేక్ హాండ్ - గోల్డెన్ షేక్‌హాండ్!

***

అసలు ఎంకటేశానికి మొత్తం ఎంతొస్తదో తెలుసా - తొమ్మిది లక్షలు! అల్లాటప్పాకాదయ్యా, తొమ్మిదీ-తొమ్మిది లక్షలు!

అయితే, చేతులో క్యాషు నిల్లు. దిగులుగా ఉన్నాడు.

ఈలోగా ఎంకటేశం శిష్యబృందం, అంటే అతని ఇలాకాలో పనిచేసే జనాలు, ఆరుగురు బిలబిలా వచ్చేసారు.

వాళ్ళందరికీ జీతాలు వచ్చినయ్‌గదా. తలా ఒక వెయ్యి అప్పుగా వేసుకొని మొత్తం ఆరువేలు అతని జేబులో కుక్కారు.

వెంకటేశం ముప్పయ్ మూడేళ్ళనాడు ఉద్యోగంలో చేరాడు. చదువుకొన్నది సెవంత్ క్లాసు. అదీ దొంగ పంతులు సర్టిఫికేటు. ఐటిఐలో ఏడాదిపాటు ఫిట్టరు కోర్సు చేశాడు. అయితే కష్టపడి పనిచేస్తూ ఆఫీసర్ల ఆదరం సంపాయిస్తూ ఫోర్‌మెన్ గ్రేడుకు చేరుకొన్నాడు. నెలకి పదివేల జీతానికి చేరాడు ఇప్పుడు. జీతం పేరుకు పదివేలే అయినా, ఏనాడూ అందులో సగం కన్నా ఎక్కువ పట్టుకెళ్ళలేదు అతను - ఇంటికి.

ఇంటి అడ్వాన్సులు-పెళ్ళి అడ్వాన్సు-స్కూటర్ అడ్వాన్సు-అడ్డమైన అడ్వాన్సులు.

అలాంటి ఎంకటేశానికి వారం రోజుల్లో, తొమ్మిది లక్షలు రాబోతూ ఉంది. ప్రస్తుతం స్నేహితులిచ్చిన అరువు డబ్బుతో జేబు బరువెక్కి వుంది. మెళ్ళో దండ ఊగిపోతూ ఉంది. ఏదో గాలిలో తేలిపోతూ ఉన్నట్టు ఉంది. చుట్టూ స్నేహితులు చేరి కేరింతలు కొడుతున్నారు. దండలతో నింపేస్తున్నారు. తన ఇలాకా ఆరుగురు జూనియర్ మిత్రబృందం చుట్టూ చేరి అల్లరి చేస్తున్నారు. ఫ్యాక్టరీ వాకిట్లో ఉన్న సారాయి కొట్లో డప్పు డ్యాన్సు చేస్తున్నారు. ఆ తర్వాత అంతా కలిసి సిటీ బస్సు ఎక్కేశారు.

"టికెట్-టికెట్" అన్నాడు కండక్టరు. అదే స్టార్టింగు పాయింటు. బస్సంతా ఖాళీగా ఉంది.

గ్రూప్ లీడర్ పెరుమాళ్ళు కండక్టర్ని గుడ్లురిమి చూస్తూ, చొక్కా పట్టుకుని ఒక్క ఊపు ఊపి చెవులో అరిచాడు.

"యాభయ్- వింటున్నావ్- యాభై టికెట్లు కొట్టు"

"యాభయ్ టిక్కట్లా-జనం ఏరయ్యా?"

"అది నీకనవసరం. బస్సంతా మాదే. ఎవడూ ఎక్కడానికి లేదు- ఎక్కినా దబ్బులియ్యడానికి లేదు"

"మరి డబ్బులో!"

"డబ్బులా-బోడి డబ్బులు-తీస్కో- ఇదుగో అని వెంకటేశం జేబులోంచి ఐదొందల నోటు ఒకటి లాగి కండక్టర్ పైకి విసిరేశాడు, పెరుమాళ్ళు.

"ఐదొందలా- నా దగ్గర చిల్లరలేదు. - ఇదే స్టార్టింగు"

"చిల్లర ఎవడడిగాడయ్యా - ఏం మేం చిల్లర గాళ్ళలా కనిపిస్తున్నామా- ఏంది, నీకు?"

"కనీసం ఎక్కడికి కొట్టాలో చెప్పండయ్యా" అన్నాడు కండక్టరు బుర్రగోక్కుంటూ.

" ఎక్కడెక్కడని వివరమడిగితే ఏమని చెప్పుదు- లోకులకూ, కండక్టరూ- కొట్టేయ్-టెర్మినల్ పాయింట్ దాకా కొట్టేయ్!

నువ్వూ డ్రైవరూ చెరోటి కొట్టేసుకొండి- పోనియ్ రైట్‌రైట్!

వెంకటేశాన్ని డ్రైవరు పక్క సింగిల్ సీట్లో కూలబడేశారు - మిత్రబృందం. వెంకటేశం మెడనిండా దండలు; కళ్ళేకాదు, తల కూడా పూడుకుపోయి వుంది. "దండ తీస్తే తంతామని" హెచ్చరించారు.

బస్సు ఎటు పోతోందో తెలియడంలేదు ఎంకటేశానికి! ఈలోగా పెద్ద బస్టాండు వచ్చేసింది. జనం బిలాబిలా ఎక్కేశారు. బస్సు నిండిపోయి కిటకిటలాడుతోంది.

మిత్రులు అంతా లేచి నిలబడి ఒక్కొక్కళ్ళనీ సీట్లో కూచోపెట్టి మర్యాదలు చేయసాగారు. వాళ్ళు మాత్రం నిలబడే ఉన్నారు.

పెరుమాళ్ళు ఉపన్యాసం మొదలెట్టాడు.

"సోదర సోదరీమణులారా, మీరెవ్వరూ టికెట్‌కి డబ్బులు ఇయ్యకూడదు. ఇయ్యాల మీరంతా మా అతిధి దేవుళ్ళు. మీ అందరికీ టికెట్లు మేమే కొనేశాం. ఇప్పుడు మీ అందరికీ కోకోకోలా-ఫాంటా-మాజా, ఏం కోరుకొంటే అది ఇస్తారు మావాళ్ళు. ఆ తర్వాత పండ్లూ తాంబూలాలు అందుకోండి-హాయిగా ఇంటికెళ్ళండి"

"ఇదేం బలవంతం మర్యాదయ్యా' అని ఒక ముసలాయన లేచాడు.

" ఏయ్ ముసలాడా-వృద్ధ జంబూకమా- టొపారం లేచిపోద్ది. నోరు మూసుకొని కూచో పో - ఏదన్నా భక్తి పాటలు పాడుకో- లేకపోతే టొపారం లేచిపోద్ది. మర్యాద తెలియని ఎంకమ్మలా మాట్లాడకు - ఆయ్!"

జనానికి పరిస్థితి అర్థం అయింది. కిక్కురుమనకుండా కూచున్నారు. కూల్ డ్రింకులు తాగారు. ఆపిల్ పండ్లూ, తమలపాకులూ అందుకొన్నారు. 'రామా కృష్ణా' అంటూ గుబగుబలాడుతున్నారు.

క్రాస్‌రోడ్ పాయింట్‌లో బస్సు ధడాల్న ఆగింది, ఒక్క కుదుపుతో. అంతా ఉలిక్కిపడ్డారు. మర్యాద గాంగు బిలబిలా దిగింది.

వెంకటేశాన్ని భద్రంగా దింపింది.

ఉన్నట్టుండి అరిచాడు పెరుమాళ్ళు "సోదర సోదరీమణులారా ఒక్కసారి 'వెంకటేశానికీ-జై' అనండి.. 'వెంకటేశానికీ...'

కిక్కురుమనకుండా జైకొట్టారు జనం. బస్సు కదిలిపోయింది. పొలోమంటూ పారిపోయింది.

బస్టాండు నుంచి సైకిల్ రిక్షాలో ఇంటికి తీసుకుపోయారు ఎంకటేశాన్ని. దారి పొడుగుతా.. జేజేలు - డ్యాన్సులు. జనం విచిత్రంగా చూడసాగారు.

మూల తిరుగుళ్ళో, స్వీట్‌షాపులో, నాలుగు కేజీల స్వీట్లు- సైకిల్ బండి దుకాణంలో, కేజీ కైమా పకోడీలు కొన్నారు.

కాశమ్మనీ-పిల్లా జెల్లా అందర్నీ పిలిచి ఆ పొట్లాలన్నీ




తలా ఒకటీ ఇచ్చేశారు. కాశమ్మ అంటే ఎంకటేశం భార్య. ఆమెని లాక్కొచ్చి - ఇద్దర్నీ కుర్చీల్లో కూలేసి పాటలు పాడారు. కాసేపయ్యాక అలసిపోయి ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు.

వెంకటేశం చిన్న చెక్కు తీసి కళ్ళకద్దుకొని- భార్య చేతుల్లో పెట్టి దణ్ణం పెట్టాడు. అప్పు తీసుకొన్న నెలజీతం సగానికి సగం దార్లో ఖర్చయిపోయింది. మిగిలింది ఆమె చేతిలో పడేసి ఇంకో దణ్ణం పెట్టి-పోయి మంచం మీద వాలిపోయాడు. తెల్లారిందాకా కళ్ళు తెరవలేదు.

...2...

ఉదయం పదిగంటలకి మెలకువవచ్చింది.

ఇల్లంతా మసాలా వాసనలు గుప్పేస్తున్నాయ్

వాకిట్లో ఏదో గడబిడగా ఉంది.

“ఎవురే అట్టా గోలగా ఉందీ?” అన్నాడు కళ్ళు నులుపుకొంటూ

“ఎవురో మాకేందెలుసయ్యా-సూటుబూటు దొరలు- పెద్దపెద్ద కార్లల్లో కూచోని ఉన్నారు, నీకోసం! చేతులు నిండా పూలు గుత్తులున్నాయ్. నీ కోసమే వచ్చారంట.”

వెంకటేశం ఆశ్చర్యంగా లేచి బయటికి పోబోయాడు.

“అయ్యోవ్-అట్టాపోయావంటే ఆళ్ళంతా నిన్ను చూసి పారిపోతారు. అంత భయంకరంగా ఉన్నావు. పద, నీళ్ళు తోడా. ఆ తర్వాత మంచి గుడ్డలేసుకొని ఎల్లు.”

పావుగంట తర్వాత పెళ్ళి కొడుకులా తయారయ్ బయటికి నడిచాడు ఎంకటేశం.

బయటి జనం ఒక్కసారిగా ఎగబడిపోయి పూలగుత్తుల్తో దండల్తో నింపేశారు, అతన్ని.

భయం భయంగా చూస్తూ ఎవరయ్యా మీరంతా. నేనేదన్నా తప్పుచేశానా? మా అబ్బాయి యాక్సిడెంటేమన్నా చేశాడా- చెప్పండి సార్లోయ్ నాకు భయంగా ఉందీ”. అన్నాడు వెంకటేశం!

ఈలోగా లీడర్ పెరుమాళ్ళు లొడలొడా మాట్లాడసాగాడు.

‘ఎంకటేశం భాయ్ం.. ఈళ్ళంతా మన శేయోభిలాషులయ్యా - ఎవురు ఎవురో ఆళ్ళే చెబుతారు - ఇను-’

మళ్ళీ తనే మొదలెట్టాడు.

“అయ్యలారా! అందరికీ నమస్కారాలు. నాపేరు పెరుమాళ్ళు. ఫ్యాక్టరీ లీడర్ని. కార్మిక నాయకుణ్ణి. ఎంకటేశం నా గ్రూపే. మీరంతా ఇట్టా దిగబడ్డారని

ఎంకటేశం కొడుకు పరుగెత్తుకొచ్చి చెప్పాడు. పెద్దపెద్దోళ్ళ ఎవ్వారం గదా అని నేనే పర్సనల్‌గా వచ్చా. ఎంకటేశం నా సలహాలేందే ఏమీ చేయడు. ఎంకటేశం మాటకేకాదు మా గ్రూపంతా నా మాటమీదే ఉంటారు. అందులో యాభయ్ మంది వియ్యారెస్సయ్యారు. ఇంకో యాభైమంది మూణ్ణెల్ల తర్వాత.

దొరలంతా ఎంకటేశాన్ని వదిలి పెరుమాళ్ళు చుట్టూ మూగారు.

ఒకాయన ముందుకొచ్చి "అసిస్టెంట్ జనరల్ మేనేజర్ని "జనం-మనం బ్యాంక్ డబ్బులు ప్రాపర్‌గా ఎలా దాచుకోవాలో వివరంగా చెప్పవలసిన అవసరం మాకు ఉంది..."

ఇంకో సూటూ-బూటూ సారు. ముందాయన్ని నెట్టుకొంటూ ముందుకొచ్చి షేక్‌హేండిచ్చి అరవయాసతో తెలుగులో మాట్లాడసాగాడు. "ట్వింకిల్-ట్వింకిల్-చిట్‌ఫట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్‌ని! ఆరుముగం నా పేరు.' అంటూ చేతిలో సెల్‌ఫోన్ తిప్పుతున్నాడు...

మరోసామీ "నా పేరు మల్లిబాబు- ఎల్లయ్యి సీ నుంచి వచ్చాను. మీకుమారుడికి ఇన్సూరెన్స్ చేయండి. మీకూ మంచి మంచి పాలసీలు - ఎడ్యుకేషన్ - మారేజ్ - పెన్షన్ స్కీమ్..."

వెంకటేశం రాజకీయ దణ్ణం పెడుతూ పెద్దగా అరిచాడు.

"చదువుకొన్న సాములందరికీ ఇనయపూర్వక దండాలు. మా ఎంకటేశం గారి చెక్కు వారం తర్వాత గాని రాదు. ఆ తర్వాత బ్యాంకులో వేసి మీ అందరికీ సాయానా వచ్చి చెబుతాను. ఇక మీరంతా ఎల్లండి" అని చల్లగా సాగనంపాడు.

ఈలోగా ఎంకటేశం కొడుకు రాంబాబు స్కూటరు మీద ఇంకో ఆసామీని ఎంటేసుకొచ్చాడు.

"నాయనోయ్- ఈనేనే మా ఆటోషాపు ఓనరూ- నేను పని నేర్చుకొనేది ఈనకాడేనే! తనకారు నాకు చౌకగా ఇచ్చేత్తానంటన్నాడు. మూడు లక్షల ఎంబాసడర్రు - డెబ్బయిదు ఏలకి ఇత్తానంటున్నాడు. హాయిగా తోలుకొని బతుక్కోమంటున్నాడు-"

ఎంకటేశానికి, మత్తు, దెబ్బకి దిగిపోయింది.

గబగబా కాశమ్మని గదిలోకి లాక్కుపోయాడు.

తలుపు గడిపెట్టి బుర్ర గోక్కుంటూ దీనంగా అరిచాడు "ఏందే ఇదీ"

కాశమ్మ నిండైన మనిషి. తొందరగా నోరు విప్పదు. రెండు నిమిషాలు అలాగే ఆలోచించి నెమ్మదిగా అంది.

"అయ్యోవ్... నువ్వు ఎవ్వరికీ నోరు జారమాక. అట్టా అని ఎదీ కాదనబాక. మన ఎదురింటి పోస్టుమాస్టరు సారుని అన్ని ఇవరాలూ కనుక్కొందాం. ఆ తర్వాత ఏ సంగతీ చెబుతాం"

మధ్యాన్నం పలావు దెబ్బకి గురకపెట్టేశాడు ఎంకటేశం. లేచేసరికి ఇల్లంతా దీపావళి పండుగలాగా ఎలిగిపోతా ఉంది. కోర్కెల గుర్రాలు ఒక్కక్కటే బరిలోకి దిగసాగాయి. నోరు తెరుచుకు చూస్తూ నివ్వెరపోతా కూచున్నాడు.

కొడుక్కి టాక్సీ- ఒక లక్ష

కోడలుకి పుట్టింటి సొమ్ము తిరిగి ఇవ్వాలి. అది ఏనాడో తాకట్టులో కొట్టుకుపోయింది. ఇరవై సవర్లు-

> "బోడి పెత్తనాలు చేసి, వచ్చిన డబ్బంతా దగాకోరోళ్ళ ఒళ్ళో పోసి పోయావ్! ఆళ్ళంతా రాత్రికి రాత్రికి బోర్డులు తిప్పేసి పారిపోయారంట. ఊరంతా అల్లకల్లోలంగా ఉంది"

ఏసుకో- లక్ష!

మనవడికో మొలతాడు - పాతిక!

కూతురు పెళ్ళి ఖర్చు - లక్ష. ఈలోగా బంగారం కొనాలిః- లక్ష.

ఇంటికి రిపేర్లు - పైన ఒక గది వెయ్యాలి - సామిరంగా...

కాగా పోగా కాశమ్మకి ఏమీ ఒద్దా - పాపం - దాని ఒంటిమీద సొమ్మంతా ఏనాడో కరిగిపోయింది గందా!

ఇదంతా సరే, మరి తిండి ఖర్చో - ఎంత లేదన్నా నెలకి అయిదు వేలన్నా ఉండాలి. అయిదువేల వడ్డీ కావాలంటే అసలెంత వెయ్యాలి.

వెంకటేశం కళ్ళమీద లెక్కలు వేస్తూ జుట్టు పీక్కుంటున్నాడు.

ఈ లోగా పెరుమాళ్ళు పెళ్ళున దిగాడు.

బలవంతంగా బారుకి లాక్కుపోయాడు.

బిల్లు తనే కట్టాలంట. ఎంకటేశం ఇయ్యకూడదంట!

పీటర్‌స్కాటు-మటన్ కబాబ్- ఫిష్‌పులావ్-

వెంకటేశానికి, పెరుమాళ్ళు దేవుడిలా కనిపించసాగాడు.

ఆత్మీయంగా నోరు విప్పాడు-

తన సమస్యలన్నీ విడమరిచి చెప్పాడు.

పెరుమాళ్ళు శ్రద్ధగా విన్నాడు. రెండు నిమిషాలు మౌనంగా ఉన్నాడు. తల పంకించాడు. నెమ్మదిగా అందుకొన్నాడు.

"అరే ఎర్రి ఎంకటేశం - వాళ్ళు కోరికలు కోరడంలో తప్పులేదురా. కాని ఆలోచించాల్సిన అవసరం, నీది! అంతా ఒక్కసారిగా అందరికీ పందారం చేసుకొని కూచుంటే, ఆ తర్వాత కూడు దొరికేదెట్టారా. అడుక్కు తిని బతకాలి. నువ్వూ నీ పెళ్ళాం అన్యాయమైపోతారు..."

దీనంగా చూస్తున్నాడు వెంకటేశం

మళ్ళీ తనే అందుకొన్నాడు పెరుమాళ్ళు.

"అదుగో అట్టా ఆమ్దం ముఖం పెట్టబాక. దిగులుపడాల్సిన పనేలేదు. పిల్లల్ని కాదన్నా ప్రమాదమే. అందుకని నేను వయా మీడియాగా ఒక సలహా చెబుతా ఇను-"

వింటూనే ఉన్నాడు వినయంగా వెంకటేశం.

పెరుమాళ్ళు సీరియస్‌గా చెబుతున్నాడు-

"రాంబాబుకి పాత అంబాసిడరు కావాల, అంతేగా! ఒక పని చేద్దాం- దానికి ఇరవై వేలు డౌన్-కాష్ కడతాం. మిగతాది ఫైనాన్సు పెడదాం. నెలనెలా ఆరువేలు ఇనస్టాలుమెంటు కట్టుకొంటే చాలు. సంవత్సరం తిరిగేసరికి బండి మందయిపోతది. ఈలోగా బాడిగ తోలుకోవచ్చు- నెలనెలా ఫైనాన్సుపోను ఆరువేలు మిగులిద్ది. అందులో ఆయిల్సు ఖర్చు రెండుపోతే, కనీసం మూడు-నాలుగు ఏలు మిగులుద్ది.

"సరే- ఇక కోడలు సంగతి - పాపం ఆమె పుట్టింటోళ్ళ సొమ్ము, మీ ఇలాకాలోనే పోయింది గదా - మరి ఇవ్వాలి కదా. దానికీ ఒక ఎవ్వారం చేద్దాం - ఒక లక్ష ఫైనాన్సులో పడేద్దాం- రెండేళ్ళకి డబల్ అవుద్ది. నీకేం బయంలేదు - నీ కొడుకూ కోడలికి చెప్పి నేనే ఒప్పిస్తా సరేనా..."

వెంకటేశంకి జోలకొడుతూ ఉన్నట్టు ఉన్నయ్ ఆ మాటలు.

"ఇహ- ఇల్లు సంగతి వినవయ్యా ఎంకటేశం - హౌసింగులోను తీసుకొందాం. నువ్ ముసలోడివి కదా. నీకివ్వరు. నీ కొడుకు పేరుతో పెట్టొచ్చు. నువ్వు సెక్యూరిటీ ఇస్తే సరిపోద్ది.

సరే - ఇహ అమ్మాయి పెళ్ళి. దిగుల్లేదు. రెండు లక్షలు ఫైనాన్సులో పడేద్దాం. ఏడాదికి నాలుగవుద్ది - ఇంకో ఏటికి డబులు. అంటే మొత్తం - ఎంత - ఎనిమిది లక్షలు. ఆ పిల్లకి పద్దాలుగేళ్ళే కదా - తొందరేంది, హాయిగా ఏదన్నా చిన్నా చితకా కంప్యూటరు చదివిచ్చు. దెబ్బకి కాలిఫోర్నియా అల్లుడు దిగొస్తాడు. పిల్లని ఎగరేసుకు పోతాడు. ఇమానం - డుర్ర్ర్ర్."

"మరి నా పెళ్ళాం గతేందయ్యా - నాకు కూడెట్టా" అన్నాడు జాలిగా వెంకటేశం-

"అరె-అంత తొందరెందుకుభాయ్ - ఇనూ - ఇప్పుడు చెప్పినయ్యన్నీ పోగా కాస్తో కూస్తో చేతులో ఉంచుకుని మిగతాది జాయింటు ఖాతాలో టింకిల్-టింకిల్ బ్యాంకులో పడేయి. నెలనెలా పదివేలు వడ్డీ వస్తది. అదీ ఇదీ అన్నీ కలిపి పదిహేనువేలు. సగం తిను. సగం కాశమ్మకి బంగారం..."

"అంతంత వడ్డీలు ఎట్టా ఇస్తారయ్యా-పోస్టాఫీసులో, ముప్పావలాయేనంటగదా. బ్యాంకులు ఇంకా తక్కువంట. మరి ఈళ్ళిట్టా..." అన్నాడు చిరాగ్గా వెంకటేశం.

పెరుమాళ్ళు ఛెళ్ళున అందుకొన్నాడు - బొళ్ళున నవ్వాడు.

"అదేనయ్యా- ఆళ్ళ గొప్పా - మనం కాస్త రిసుకుతీసుకోవాలి. రిసుకు లేందే బతుకేలేదు. ఉద్యోగంలో రిసుకు లేకుండానే చేశామా? ఎంతమందికి కాళ్ళుపోలేదు - చేతులు పోలేదు. అందుకని, ఉద్యోగాలు మానేస్తుండామా?

"గవర్‌మెంటు బ్యాంకులూ, పోస్టాఫీసులూ ఏం ఇస్తారయ్యా - ఎక్కడి డబ్బులూ ఆళ్ళ జీతాలకే చాలవు- ఏదో అంత బిచ్చం పడేసి ఊరుకొంటారు. ఇయ్యాల లక్ష రూపాయల స్థలం కొంటే రెండేళ్ళకి నాలుగు లచ్చలవుద్ది. ఇయ్యాల అపార్టుమెంటు కొంటే వచ్చే ఏటికి డబులు! మరి ఈళ్ళ కాడ పెట్టిన డబ్బు సగానికి సగమై చిక్కిపోతూ ఉన్నట్టేగదయ్యా...

ఎంకటేశం గాలిలో తేలిపోతున్నాడు. కళ్ళు అరమూతలు పడిపోతున్నాయ్. కొడుకూ కోడలు కారుల్లో తిరుగుతున్నారు. కూతురు అమెరికా ఎగిరిపోతా ఉంది. పెళ్ళాం పట్టుచీరకట్టి మెడనిండా నగలేసుకొని పేరంటాలకి పోతూ ఉంది. మనవడు పబ్లిక్ స్కూల్లో చదువుతున్నాడు.

ఆ మత్తులోనే మెత్తగా అడిగాడు

"పెరుమాళ్ళూ, ఈళ్ళని నమ్మొచ్చంటావా?"

"ఆర్-నీ- ఎంతమాటన్నావయ్యా. ఆళ్ళ ఇళ్ళు ఎప్పుడైనా చూశావా. ఆళ్ళ కార్లు చూశావా. ఆళ్ళ ఆఫీసులు ఎట్టా ఉంటయ్ కోట్లు - కోట్లు. ఇంద్ర భవనాలు. పాతిక లక్షలు చేసే కార్లు - అంత గొప్పోళ్ళకి మన డబ్బు ఒక లెక్కంటయ్యా - మనల్ని ముంచే కర్మ ఆళ్ళకేంటయ్యా"

వెంకటేశం మౌనమే అంగీకారం అయింది.

పెరుమాళ్ళు అన్ని పనులూ తనే చూసుకొన్నాడు. ఫారిన్ కారోళ్ళని ఇంటికి పిల్చుకొచ్చి కాయితాలు రాయించాడు.

పెద్ద పెద్ద బాండులు ఇప్పించాడు. సూటూ బూటూ దొరల్తో, షేక్‌హాండిప్పించాడు ఎంకటేశానికి

షేక్‌హాండ్-గోల్డెన్ షేక్‌హాండ్!

***

అంతా హాయిగా జరిగిపోయింది. ఎక్కడెక్కడి చుట్టాలూ స్నేహితులూ వచ్చి కనపడిపోతున్నారు. వాళ్ళ సమస్యలన్నీ తనతో చెప్పి సలహాలడుగుతున్నారు.

కొడుకూ కోడలూ, అందలం ఎక్కేశారు.

కాశమ్మ అందకుండా తిరుగుతోంది. పేరంటాలు - పెళ్ళిళ్ళు.

కూతురు జీన్స్‌ప్యాంటేసి కంప్యూటరు కెళ్ళిపోతోంది.

మనవడు బస్సెక్కి పబ్లిక్ స్కూలు కెల్తున్నాడు.

...3...

అంతా హాయిగా ఉన్నారు. మరి తనగతేంది. ఇట్టా ఎన్నాళ్ళని తిని తొంగోడం. కాశీకెళ్ళాలని చిన్నప్పటి నుంచీ తనకోరిక. అక్కణ్ణించి ఉత్తర దేశమంతా తిరగాలి. గుళ్ళూ గోపురాలూ చూడాలి. అదే చివరికి తనకి మిగిలేది.

ఆ సాయంత్రం ఇంట్లో అందర్నీ కూచోబెట్టి తన కోరిక తెలిపాడు. వాళ్ళు గబగబా వినేసి - ఒక్కుమ్మడిగా "- ఓష్ ఇంతేనా- ఇంకేదో అనుకొన్నాం - హాయిగా పో - పదివేలు కర్చువుద్ది - అంతేగా" అన్నారు.

ఎంకటేశం మంచిరోజు చూసి బయల్దేరాడు. పదిహేను వేలకి ట్రావెలర్స్ చెక్కులు ఇప్పించాడు పెరుమాళ్ళు.

ఊరు ఊరూ చూసుకొంటూ, ఒంటరితనాన్ని ఆనందిస్తూ కాశీకి చేరాడు. అక్కడ అన్నీ చూసుకొని, బద్రీనాథ్ వెళ్ళాడు. ఇంకా ఇంకా ఎక్కడెక్కడికో వెళ్ళి రెండు నెల్లకి పూరీ చేరుకొన్నాడు. అక్కణ్ణించి ఇంటికి ఫోన్ చేశాడు. అంటే పక్కింటోళ్ళ ఫోను. పీపీ.

కాశమ్మ 'ఏందయ్యా- ఇన్నాళ్ళకి గుర్తొచ్చామా' అని దబాయించింది.

"డబ్బులయి పోయినయ్యే" అన్నాడు దీనంగా.

"ఇంకా డబ్బులేందయ్యా - ఎంత కావాలేంది?"

"అయిదు వేలిస్తే - అరవదేశం కూడా చూసి వస్తా"

"నా దగ్గర కానీ లేదు - ఎట్టాగో అయిదొందలు సర్దుతా

ఇంటికి దిగబడు - నేరుగా వచ్చేయి-"

"అదేందే- అట్టా ఇసుక్కొంటావ్ - ఏమయిందే"

"అన్ని ఇసయాలూ ఇంటి కొచ్చినాక మాట్లాడుకొందాం. యాడికి పంపాలి డబ్బులు?"

వెంకటేశం అడ్రసు ఇచ్చి ఫోను దీనంగా పెట్టేశాడు.

వెంకటేశం ఇల్లు చేరాడు.

## భస్మాసురుడి ఆత్మకథ నుంచి

అసందర్భమే
ఎప్పుడూ యిక్కడ ఒక సందర్భం
మనిషినీ అతని మెడకో మతాన్నీ
సృష్టించి పగలబడి నవ్వుతున్నాడు దేవుడు
మనిషి ప్రయోగశాలలోని ఎలక
యుద్ధాలు చెయ్యడానికి యింకెవరూ
మిగలనంతవరకూ యుద్ధం చేస్తారు
రేపు క్లోనింగ్‌ని ఆశ్రయిస్తారు
నాగరికత కొండనెక్కి
రెండు కండ చీమలు అదే చెప్పుకుంటాయి
సమాజానికో కులాన్ని తగిలించి
కసిదీరా నవ్వుకుంటున్నాడు మనువు
విద్వేష రుధిర పుష్కర పుణ్యతీర్థాన స్నానాలు చేస్తారు
కులం వేటకొడవళ్లతో ఒకరినొకరు
వేటాడుతూ వెంటాడుతూ నరుక్కుంటారు
తుపాన్ల నెదిరించి నిలిచిన
గడ్డిపరకలు అదే చెప్పుకుంటాయి
మతం కులం రాజకీయం నిర్భయంగా
సంచరించే యీ అభయారణ్యంలో
అసంబద్ధం ఎప్పుడూ యిక్కడ ఒక సంబద్ధమే
మెదడులోని పిచ్చాసుపత్రిలో
ఒకడు హఠాత్తుగా లేచి అరుస్తాడు
జుట్టు పీక్కుంటాడు బట్టలు చింపుకుంటాడు
బల్బులు చిమ్మే వెలుతురు కరుస్తాడు
డాక్టరొచ్చి యింజక్షనిస్తాడు
తిరిగి రోగి అదే సిరంజితో డాక్టర్‌కి ఇంజక్షనిస్తాడు
ఎయిడ్స్ గురించి యిద్దరూ కుశల ప్రశ్నలు వేసుకుంటారు
ధృతరాష్ట్రుడి నుండి కౌగిలిని విడదీయలేరు
సమావేశకర్త యింక ముగిసిందని
ఆమెన్ ఆమెన్ అనబోతుండగా
ఆకాశం దద్దరిల్లేట్లు డ్రాకులా శవపేటిక నుండి లేస్తాడు
అతని ఆవలింత పొగలోంచి
ఆంత్రాక్స్ ఆంత్రాక్స్ ఆంత్రాక్స్
ఆవరిస్తుంది
ఈ ప్రపంచం
ఒక అసంబద్ధం

-నగ్నముని

ఇల్లు బోసిగా ఉంది; నిశ్శబ్దం తాండవిస్తోంది.

ఇంట్లో కాశమ్మ లేదు. కూతురు వంటింట్లోంచి బయటికి వచ్చింది. మురికిగా ఉంది. గత్తర గత్తరగా ఉంది.

'అంతా బావున్నారా' అని అడిగాడు వెంకటేశం.

జవాబులేదు.

'అమ్మేది?' దానికీ జవాబులేదు.

ఈలోగా కాశమ్మ హడావుడిగా లోపలికొచ్చింది.

మాసిన గుడ్డల్లో ఉంది. చేతిలో గిన్నెలు.

'ఎప్పుడొచ్చావ్' అంది అంటీ ముట్టనట్టు

వెంకటేశం భయంతో వణికిపోతున్నాడు.

"కొడుకూ-కోడలూ ఏరి?" అన్నాడు

"ఇంకెక్కడి కొడుకు- కోడలు కొంగుబట్టుకొని పారిపోయాడు"

"ఏమయిందే-" అని భయంకరమైన అరుపు.

కాశమ్మ తీక్షణంగా చూసింది భర్తకేసి. కూతురు భయంతో వంటింట్లోకి పరుగెత్తింది.

"ఏందయ్యా- నీ అరుపులూ! ఏమయిందే అని తాపీగా అడుగుతున్నావా? చెబితే గుండెపగిలి చస్తావ్! ముందు కాస్త ఎంగిలి పడి తగలడు."

వెంకటేశం భయంకరంగా చూస్తున్నాడు. కాశమ్మ అందుకొంది.

"బోడి పెత్తనాలు చేసి, వచ్చిన డబ్బంతా దగాకోరోళ్ళ ఒళ్ళో పోసి పోయావ్! ఆళ్ళంతా రాత్రికి రాత్రికి బోర్డులు తిప్పేసి పారిపోయారంట. ఊరంతా అల్లకల్లోలంగా ఉంది"

"మరి రాంబాబులేడా?"

పాపం ఫైనాన్సు కట్టలేదని వాడి టాక్సీ లాక్కుపోయారు. కోడలి సొమ్ములు తాకట్టులో కొట్టుకుపాయె. అది నానా కూతలూ కూసి, ఈ కొంపలో ఒక్కరోజు కూడా ఉండనని పుట్టింటికి పోయింది. కొడుకుని కూడా లాక్కొని పోయింది."

"మరి మీరో...!"

"ఇదిగో ఇట్టా వున్నాం. పాచిపనికి పోయి ఎంగిలి కూడు తెచ్చుకొని తింటున్నాము. కాలేజీ ఫీజు కట్టలేదని వాళ్ళు కూతుర్ని తోలేశారు. సరే ఇదంతా ఎందుకు- రా, కాస్త ఎంగిలి పడు – ఈ కూడే ఇయ్యాల నీక్కూడా..."

కాశమ్మ గొంతులో విరక్తికి, వెంకటేశం మనస్సు ఛిన్నాభిన్నమైపోయింది. కళ్ళు గిరగిరా తిరుగుతున్నయ్.

ఉన్నచోటే కుప్పకూలిపోయాడు.

కాశమ్మ కేకలు పెట్టుకుంటూ పోయి, సైకిల్ డాక్టర్ని తెచ్చింది.

అతనొచ్చి ఇంజక్షన్లూ గట్రా చేసిపోయాడు.

అయితే, ఆ దెబ్బ దెబ్బకి, మళ్ళీ కోలుకోలేదు వెంకటేశం.

పొద్దున్నే అంత గంజి తాగి – బయటికెళ్ళి అరుగుమీద మౌనంగా కూచుని ఆకాశంలోకి వెర్రిగా చూస్తూ ఉండేవాడు. అలా చూస్తూ చూస్తూనే గడ్డాలు మీసాలూ పెరిగిపోయినాయ్. భార్య బతిమాలి ఏదైనా పెడితే తింటాడు. తనకి తానుగా ఏదీ అడగడు. దారిని పోయే జనం, జాలిగా చూస్తూ వెళ్ళేవాళ్ళు. స్కూలు పిల్లలు, ఏదైనా చాక్లెట్లు ఇచ్చి పోయేవాళ్ళు.

ఉన్నట్టుండి ఒకరోజు విజృంభించాడు వెంకటేశం.

---

## ఇప్పుడే (ఇంకా) షష్టిపూర్తా?

షష్టి పూర్తి చేసుకుంటున్న ప్రముఖ రచయితని శ్రీరమణ అభినందించి "మీకు అరవై ఏళ్లంటే ఎవరూ నమ్మరండి" అన్నాడు. ఆయన సిగ్గుతో మెలికలు తిరిగి పోయి "ఏం, అంత చిన్నవాడిలా కనిపిస్తున్నానా?" అని బోసి నోటితో నవ్వారు. "అది కాదండి నా ఉద్దేశం. 70 దాటాయంటే నమ్ముతారని..." అన్నాడు శ్రీరమణ.

*సేకరణ: ఆర్.*

---

ఆ రోజు ఎదురింటి కుర్రాడు తన కూతురికేసి చేతులు ఊపుతూ, ఏదో సినిమా పాట పాడుతున్నాడు. కూతురు చీపురుకట్ట చూపిస్తూ లోపలికి పోతోంది. కుర్రాడు రెచ్చిపోయి ఇంకా పెద్దగా పాడుతున్నాడు.

వెంకటేశం ఒక్క ఉదుటున వెళ్ళి ఆ కుర్రాడి జుట్టు పట్టుకొని వీరబాదుడు బాదసాగాడు. వాడు, లబోదిబో అని అరుస్తూ ఉంటే జనం చుట్టూ మూగారు.

"ఏమయిందయ్యా – ఎందుకట్టా గొడ్డుని బాదినట్టు బాదావ్ మావాణ్ణి?" అని నిలదీశాడు వాడి బాబు.

జనం కూడా గుర్రుగా చూస్తున్నారు.

వెంకటేశం ఏమీ జవాబు చెప్పలేదు. గబగబా లోపలికి పోయి, మడ్డుకత్తి పట్టుకొచ్చాడు.

జనం భయభ్రాంతుల్తో దూరంగా జరిగి చూస్తున్నారు.

ఒక్కసారిగా కత్తిలేపి తన పొట్టమీద పొడుచుకో బోయాడు. అయితే కాశమ్మ పరుగెత్తుకొంటూ వచ్చి ఆ కత్తి లాక్కోబోయింది. ఆమె చేతికి గాయమైంది. వెంకటేశానికి కూడా ఓ మాదిరి దెబ్బ తగిలి రక్తం కారసాగింది. కూతురు పరుగెత్తుకుపోయి సైకిల్ డాక్టర్ని పిలుచుకొచ్చింది. అతను కట్టుకట్టి ఇంజక్షన్లు చేసి – వారం రోజులు ఇంజక్షన్లు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పిపోయాడు. కాశమ్మ ఇంటోకెళ్ళి చిల్లర డబ్బులు పోగేసి తెచ్చియిచ్చింది.

అంతా వెళ్ళిపోయాక కాశమ్మ నెత్తిబాదుకుంటూ ఏడవసాగింది. కూతురు కుళ్ళి కుళ్ళి ఏడుస్తూ, తల్లికి అసలు విషయం చెప్పింది.

తల్లి నిర్ఘాంతపోయింది. గబగబా బైటికిపోయి, అరుగుమీద కూచున్న వెంకటేశం కాళ్ళమీద తలపెట్టి రోదించసాగింది.

చీకటి పడిందాకా అలాగే ఉండిపోయాడు వెంకటేశం.

తెలతెలవారుతూ ఉండగా కూతురు వాకిలి చిమ్మడానికి బయటికొచ్చింది. అరుగుమీద తండ్రి కనిపించలేదు. గబగబా ఇంట్లోకి వెళ్ళి చూసింది. 'అమ్మా' అని గావుకేక పెట్టింది.

తల్లీ కూతురూ కావలించుకొని ఏడవసాగారు.

ఈలోగా దారినిపోయే కుర్రాడొకడు అక్కడ ఆగి తలుపుమీద ఉన్న పలక చూపించాడు. దానిమీద బలపంతో రాసి ఉన్న రాత చదివి వినిపించాడు.

"నే పోతన్నా-నా కోసం ఎతకొద్దు-"

గొల్లున గోల. జనం గుంపులు గుంపులుగా చేరిపోయారు.

"ఎక్కడికి పోతాళ్ళే కాశమ్మా.. మళ్ళీ వస్తాళ్ళే..." అని ఓదార్చి ఎవరిదారిని వాళ్ళు వెళ్ళిపోయారు.

సాయంకాలం వెంకటేశం శిష్యబృందం అంతా వచ్చి చూసిపోయారు. పోతూ పోతూ పోలీస్‌స్టేషన్‌లో కంప్లెయింట్ ఇచ్చి వెళ్ళారు. పోలీసులొచ్చి ఏదో రాసుకొని పోయారు.

రెండ్రోజులు దీనంగా గడిచిపోయినయ్.

మూడోరోజు ప్రముఖ పత్రికలో ఒక వార్త పడింది.

"సాగర్ ఒడ్డున శవం! ఎవరికీ పట్టని అనాథ ప్రేతం!!"

వాడవాడంతా గగ్గోలు. వెంకటేశం స్నేహితుడు వచ్చి తల్లీ కూతుళ్ళని ఆటో ఎక్కించి తీసుకుపోయాడు.

అక్కడ వందల కొద్దీ జనం! పోలీసులు, ఈతగాళ్ళు, పేపరోళ్ళు- టీవీలు- అంతా గందరగోళంగా ఉంది.

శవం బోర్లా పడి ఉంది. ఒంటిమీద బట్టలు లేవు. బాగా ఉబ్బిపోయి ఉంది.

'ఇంకెవరు మనోడే అయ్యుంటాడు' అన్నాడు వెంకటేశం స్నేహితుడు యాదగిరి, బాధగా.

తల్లీకూతుళ్ళు గుండెలు బాదుకొంటున్నారు.

" ఇక్కడున్నారేందయ్యా" అని యాదగిరి భుజంమీద చేయివేసి-ఒక కంఠం వినిపించింది.

ఉలిక్కిపడి అంతా వెనక్కి తిరిగి చూశారు.

వెంకటేశం – గడ్డాలూ మీసాలూ మధ్య పాతుకుపోయిన మొహం! అతి దీనంగా ఉంది!

'అయ్యా' అని భోరున అరిచి- కావలించుకొని ఏడవసాగారు తల్లీకూతుళ్ళు

పోలీసులు గబగబా పరుగెత్తుకొచ్చారు.

పేపరోళ్ళు-టీవీలోళ్ళు మూగుతున్నారు.

పోలీసులు గబగబా వ్యాన్ ఎక్కించుకుపోయారు, వెంకటేశాన్నీ, అతని పరివారాన్నీ.

పోలీసులు పట్టుకెళ్ళి ఆస్పత్రిలో పారేశారు వెంకటేశాన్ని.

రెండ్రోజులు మూసిన కన్ను తెరవలేదు. మూడోరోజు వెంకటేశం శిష్యబృందమంతా వచ్చేసింది. వాళ్ళ గోలకి ఉలిక్కిపడి లేచి కూచున్నాడు. అందర్నీ వెర్రిగా చూస్తున్నాడు.

"వాయ్, ఎంకటేశం. నీకే జబ్బూ లేదు. పోలీసోళ్ళు నిన్ను లాకప్‌లోపారేసి మక్కెలిరగదంతారని, మేమే ఈ ఏర్పాటు చేయించాం. పాపం మన పెరుమాళ్ళీ తతంగం నడిపాడు. డాక్టర్లకీ పోలీసోళ్ళకీ మజాచేసి నిన్నిక్కడికి చేర్పించాడు."

"పెరుమాళ్ళా-పెరుమాళ్ళా!" అని ఆశ్చర్యపోయాడు, ఎంకటేశం

"అవునయ్యా-పెరుమాళ్ళే! మన పాత స్నేహితుడయ్యా!

ఇప్పుడేంటనుకొన్నావ్. చూస్తే నీకే తెలుసుద్దిలే – పద. నిన్ను అర్జంటుగా ఆ గడ్డాలూ, మీసాలు గొరిగించి కొత్తబట్టలు తొడిగించి, తక్షణం తన దగ్గరికి తోలుకొచ్చేయమన్నాడు"

అప్పుడే లోపలికి వస్తోన్న రాంబాబు "రాకపోతే ఏం చేస్తాడయ్యా?" అన్నాడు ఉగ్రుడైపోతూ.

"రాకపోతే ఏమవుద్దా- ఏమవుద్దిరా, పెంచలయ్యా"

అన్నాడు యాదగిరి.

" ఏమవుద్దీ- ఆ పోలీసులొస్తారు. లాక్కుపోయి లాకప్‌లో పారేస్తారు. కేసు పెడతారు. జైలుకు పంపుతారు." అన్నాడు సాగదీస్తూ పెంచలయ్య.

నాయక్ అందుకొన్నాడు. "ఒరేయ్... ఈ కొడుక్కి ఇయ్యాళ అయ్య గుర్తుకొచ్చాడ్రా! చెరువెండగానే, కొంగ ఎగిరి పోయినట్టు, పొయ్యాడాయాల! తల్లీ-చెల్లీ పనికి రాలేదు, పెళ్ళాం మాటల ముందు. పాపం అంతా ఒకసారి జైకొట్టండ్రా"

రాంబాబు కిక్కురు మనలేదు.

అమీరుపేట మీదుగా పోతే రాజ్‌భవన్ రోడ్డు దారిలో ఐదంతస్తుల బిల్డింగు; అందులో ఆఖరిఫ్లోర్లో ఆఫీసు; ఆఫీసులో, అయిదారు టేబుళ్ళు, టేబుళ్ళ మీద కంప్యూటర్లు; కళ్ళు చెదిరిపోయే లైట్లు; అటూ యిటూ పరుగులు తీసే జనాలు!

ఛైర్మన్‌గారి గదిముందు సోఫాలు. జవాను అందరినీ వాటి మీద కూచోబెట్టి, లోపలికి పోయి చెప్పివచ్చాడు. మరో అయిదు నిమిషాలకి బెల్లు మోగింది. అందరినీ లోపలికి పొమ్మని సైగచేశాడు జవాను.

యాదగిరీ, నాయక్, పెంచెలయ్యా లోపలికి జొరబడ్డారు. రాంబాబూ, తల్లీకూతురూ బిక్కుబిక్కుమంటూ తలుపు పక్కన నిలబడ్డారు.

పట్టపగలే వెన్నెలలా ఉంది, ఆ గది! పెద్ద అపార్టుమెంటంత ఉంది. గోడలకి పెయింటింగ్‌లు, కిటికీలకి కర్టెన్లు- పూలకుండీలు. గదిలో ఏదో మత్తెక్కించే సువాసన. కుబేరుడి దర్బారులా ఉంది.

అర్ధచంద్రాకారపు టేబులు వెనుక, స్వింగింగ్ ఛైర్‌లో ఒక నల్ల కళ్ళద్దాల మనిషి అటూ ఇటూ ఊగుతున్నాడు. సూటూ బూటూ - అంతా అమెరికా ప్రెసిడెంట్ లెవల్లో ఉంది. చేతులోని సెల్‌ఫోన్ అటూ ఇటూ తిప్పుతూ మాట్లాడుతున్నారు. టేబుల్ పైన రకరకాల ఫోన్లు మెరిసిపోతూ ఉన్నయ్.

అందరినీ కూచోమని సైగచేసి మరో రెండుఫోన్లు మాట్లాడి, ఏదో ఫైలు మీద సంతకం పెడుతున్నాడు.

'ఎవరీన' అని అడిగాడు యాదగిరిని నెమ్మదిగా వెంకటేశం.

"నోరు మూసుకో ఆయన - పెరుమాళ్ చెట్టి - ఛైర్మన్" అని గదిమాడు యాదగిరి.

ఫోన్ పెట్టి గబగబా ఇవతలకొచ్చాడు పెరుమాళ్ళు.

"ఎంకటేశం, ఎంతపనిచేశావయ్యా, అంతా చచ్చిపోయావనే అనుకొన్నాం, ఆ పిల్లల అదృష్టం కొద్దీ బతికిపోయావు!"

"అంతా నీ పుణ్యమేగా!" అన్నాడు రాంబాబు గుర్రుగా చూస్తూ.

"ఒరేయ్ రాంబాబూ- కుర్రకుంకా- నువ్ నోర్‌మూయ్. ఎంకటేశం నా గురువు. నేనతని మంచికోరేవాణ్ణి. నువ్వో, నువ్వు కుటుంబాన్ని గాలికొదిలేసి ఎగిరిపోయిన ఎదవ్వి- "అని ఎంతో ఆదరంగా మాట్లాడసాగాడు పెరుమాళ్ళు.

"నీ సలహా ఇనేగా మా అయ్య ఇట్టా దరిద్రుడయ్యాడు" అంది కూతురు జానమ్మ, ఏడుస్తూ.

పెరుమాళ్ళు తీక్షణంగా చూస్తూ.. "కాశమ్మ తల్లీ - ఓనా చెల్లీ- నువ్ కూడా శాపనార్థాలు కానియ్! అందరికీ కలిపి ఒక్కసారే సమాధానం చెబుతా-"

కాశమ్మ మాట్లాడలేదు. పైట చెంగు నోట్లో కుక్కుకొని కుమిలి కుమిలి ఏడుస్తోంది.

పెరుమాళ్ళు తన పి.ఏ.కి సైగ చేసి ఇప్పుడే వస్తానని చెప్పి ఆఫీసు హాల్లోకి వెళ్ళాడు.

పి.ఏ.గారు అందరినీ ఆప్యాయంగా కూచోబెట్టాడు. బ్రతిమాలి బ్రతిమాలి మర్యాదలు. కూల్ డ్రింకులు - బిస్కట్లు - కాఫీలు - అడిగినవాడికి అడిగినట్టు.

వెంకటేశం శిష్యబృందం తాపీగా తింటూ, ఒక్కొక్కళ్ళే, పెరుమాళ్ చెట్టి ఔదార్యం గురించి పొగుడుతున్నారు. ఆపద్బాంధవుడు. ఆశ్రిత జన ఉద్ధారకుడు. ఆయనకి ఆయనే సాటి...

వాతావరణం మారింది. ఏర్ కండిషనర్లు వేగం పుంజుకున్నాయ్.

సడన్‌గా ప్రత్యక్షమయ్యాడు పెరుమాళ్ చెట్టి.

వెంకటేశం కుటుంబ సభ్యుల్ని తప్పించి, మిగతా వారి నందరినీ బైటికి పంపించమన్నాడు.

సోఫా ఎదురుగా ఉన్న స్వింగింగ్ కేన్ ఛెయిర్లో తాపీగా కూచుని మాటల్లోకి దిగాడు పెరుమాళ్ళు.

ఎంకటేశం నాకు గురువు. ఆయనంటే నాకు గురువాత్సల్యం. నేను మా గురువుని చెడగొడదామని సలహాలు చెప్పలేదు. నేను నమ్మిన దాన్ని అతనికి చెప్పాను. ఆ ఎదవలు ఇట్టా చేత్తారని కలగన్నానా!"

ఒక్క నిమిషం ఆగి మళ్ళీ మొదలెట్టాడు పెరుమాళ్ళు.

"గురూ- చచ్చి ఏం సాధిద్దామనుకొన్నావు. బతకడం ఒక ఛాలెంజి. చావడం అంటే ఓడిపోయి తోక ముడుచుకోవడం-"

"ఇప్పుడేమంటావ్-" అన్నాడు విసుగ్గా రాంబాబు.

"ఒరే రాంబాబూ - నా ముందు నిక్కర్లేకుండా తిరిగినోడివి. నిన్నెత్తుకొని ఆడిపించినోణ్ణి నేను. నీకన్యాయం చేస్తానంట్రా. నే చెప్పేది జాగ్రత్తగా ఇను. తర్వాత మాట్టాడు-"

రాంబాబు తగ్గిపోయాడు. పెరుమాళ్ళు మళ్ళీ అందుకొన్నాడు.

"నీకు టాక్సీ తోలుకోవాలని సర్దా- అంతేగా! నేనున్నాన్రా- నేనే నీకు ఇప్పిస్తా-ఫైనాన్సులో ఏర్పాటు చేస్తా. హాయిగా తోలుకో. నెలనెలా ఇనస్టాలుమెంట్ కట్టుకో. పదిహేను వందలు జీతం కింద తీసుకో. ఆయిల్ ఖర్చులు కూడా తీసేయ్. అంతా పోను ఎంత లేదన్నా నాలుగువేలు మిగులుద్ది-చెరిసగం-పెట్టుబడి నాది- లాభం చెరిసగం- బేటా కూడా లెక్కలో రాసుకో- అట్టా నోరు తెరుచుకొని చూత్తావేందిరా- అవునా కాదా సరిగ్గా చెప్పు-"

గంగిరెద్దులా తల ఊపాడు రాంబాబు. మంచులా కరిగిపోతున్నాడు అతను, పెరుమాళ్ళు మాటలకి.

"మరి నీ సంగతేందే జానమ్మా, కాశమ్మ నాకు చెల్లెలేనే! మరి నువ్వు నా మేనకోడలివి. తల్లి తర్వాత మేనమామ- అవునా?"

నోరు తెరుచుకొని వింటోంది జానమ్మ - వెంకటేశం కూతురు.

"నువ్ కాలేజిలో చేరు. అయితే పగలు కాలేజీ కాదు- సాయంతరం కాలేజీ! పగలు నా దగ్గర ఆఫీసులో పనిచేయి. పదిగంటలకి రా - నాలుగ్గంటలకి పో - ఎనిమిదొందలు జీతం- కాలేజీ ఫీజు నాదే-"

సంతోషాన్ని అదుపుచేసుకోడానికి నానా అవస్థ పడుతోంది ఆ పిల్ల. మౌనంగా తల ఊపింది.

"ఇక చెల్లెమ్మోయ్ - కాశమ్మా - నువ్వు హాయిగా ఇంటిపని చూసుకో. మీ ఆయనకి ఉద్యోగం ఇప్పిస్తా- "

"ఏం ఉద్యోగం చేస్తాడయ్యా - చదువా సంజా?"

"బతుకుదెరువుకి చదువే అక్కర్లేదు కాశమ్మా! నీ ఇంటిముందు టెలిఫోను బూతు - అవిటోళ్ళ కోటాలో ఇప్పిస్తా"

"మరి పెట్టుబడో" అంది కాశమ్మ.

"అదే, నేం చెప్పేది! కానీ పెట్టుబడి లేదు. అంతా నాదే; అన్నీ ఖర్చులూ నాయ్! లాభంలో చెరిసగం. ఎంకటేశానికి జీతం నెలకి పదిహేనొందలు- లాభంలో వాటా"-

"మరి నా పెళ్ళాం పిల్లలెట్టా" అన్నాడు వెంకటేశంగారి రాంబాబు.

"ఒరేయ్- ఎదవా- నువ్ బెట్టుగా ఉండ్రా - తన్నుకొంటూ దిగొస్తార్రా - సిన్నప్పుడు పద్యం చదవలేదురా?

సిరిగల భాగ్యశాలిని కదుజేరగ వత్తురు తారు దారె... ఇంటరుమీట్ చదివావ్ - పుస్తకాలు సదవంగానే సరికాదురా - బుర్రో - బుర్ర అదుండాల - నీ పెళ్ళాం చేత కుట్టు మిషన్ల షాపు పెట్టిద్దాం. అరడజను మిషన్లు. రెడీమేడ్ కంపెనీకి సప్‌లయ్ - లేడీ ఎంటర్‌పునర్. అంతా బ్యాంకు డబ్బులే. - ఈ మాట ఉత్తరం రాసిపడెయ్... తెల్లారేటప్పటికి దిగిపోద్ది - ఏం - అయ్"

''సర్'', అనక చస్తాడా రాంబాబు! ఒళ్ళు పులకరించిపోతోందతనికి.

" ఆ గురూజీ - ఎంకటేశం భాయ్. ఇంకా ఇను. నీకు రెండ్రోజులకీ మూడ్రోజులకీ కబురొస్తది. గబగబ లగెత్తుకు రావాలి. ఆ ఫోనుకాడ కాశమ్మని కూచో బెట్టి, నువ్ వచ్చేయాలి."

"వచ్చి - ఏం చేయాలి" అన్నాడు భయం భయంగా ఎంకటేశం.

"నేనేం చేయాలి అని కాదురా, 'నాకేంటి లాభం' అని అడుగు. బతుకు దెరువుకి మొదటి మెట్టు ఇది. సమాధానం చెబుతా ఇను. పనికి వచ్చిన రోజున రోజుకు వంద బేటా. తిండీ గిండీ ఫ్రీ. లారీ ఇంటికొచ్చి ఎక్కించుకొస్తది. మళ్ళీ దిగబెడ్తది."


"మరి పనేందయ్యా?" అన్నాడు విసుగ్గా వెంకటేశం.

## జనరేటర్ గ్యాప్

సినిమా మంచి సస్పెన్సు ఘట్టంలో వుండగా కరెంటు పోయింది. హాలు వాళ్లకి జనరేటరుంది గాని అది పని చేయడానికి పావు గంటపైగా పట్టింది. సస్పెన్సు భరించలేక శ్రీరమణ పక్కనున్న బాపు గారితో "దీన్నే జనరేటర్ గ్యాప్ అంటారండి" అన్నాడు.

సేకరణ: ఆర్.

# చెకుముకి రత్నాలు




ఏది నిక్కమైన రాయో
ఎవరూ చెప్పరు.
పగడంలోంచి
రత్నం పుట్టడం చూశారా!
దానిపేరు చిరునవ్వు.
గరిక కాంతుల మీద
మరకతాలు గుమ్మరిస్తే మాత్రం
ఆ లేతలేత తాజాదనం ముందు
మోకరిల్లవూ!
కళ్ళల్లోంచి
ముత్యాలు కుప్పవోస్తున్న
తరతరాల మూగ సంగీతమా!
శ్వాసే నీ భాష
కంఠసీమలో
వజ్రవైఢూర్యాలు కాస్త నల్లబడ్డాయి
గుండె స్పందనలు ఏం
పాడుతున్నాయోమరి.
లక్ష సంవత్సరాలుగా
చీకటిని మింగుతూ
వెలుగును ప్రోదిచేసుకున్న
తపస్సుకు నమస్కారం!
కాని చీకటిని పారదోలేదెలా!
తన్ను తాను గాయం చేసుకొని
నిప్పురవ్వను దానమిచ్చిన
చెకుముకి రాళ్ళకే కృతజ్ఞత.

-డాక్టర్ ఎన్. గోపి

"పనేం లేదయ్యా- జండాలు పట్టుకొని 'జై' కొట్టడం; జిందాబాద్ అనడం; డౌన్ డౌన్ అనటం! రోజుకో జెండా, ఏ జెండా అనేది నీ కనవసరం! జెండాలు రంగులు మారతా ఉంటాయి- పులిహోర పొట్లాలు- తిన్నన్ని తిను, మిగిల్నియ్ ఇంటికి తీసుకెళ్ళు"

"పెరుమాళ్ళూ ఇంతేనా ఇంకా ఏమైనా ఉందా?"

'ఉందా' అంటే, ఉందయ్యా! నీ ఓపిక, నీ రిస్కు రిసుకుకొద్దీ లాభం! బందులు-ధర్నాలు- ఇది పెద్ద ర్యాంకు."

"అసలీ గొడవంతా ఏందయ్యా- నీకేం లాభం ఇందులో-"

"గురో- ఈ యాపారంలో ఒకే ఒక మాట- 'నాకేం లాభం'. అంతేకాని 'నీకేం లాభం' అని అడగడం తప్పు! అయినా అడిగావు కనక చెబుతున్నా. జాగర్తగా ఇను.

నాకూ, రాజకీయాలోళ్ళకీ లింకు. నాకూ, సినిమాలోళ్ళకీ లింకు. ఇంకా ఇంకా బోలెడుమందితో లింకు. వాళ్ళకి నా అవసరం. నాకు వాళ్ళ అవసరం. అంతా పరస్పరం!"

"పెరుమాళ్ళూ-ఇదేందో తిరకాసుగా ఉందిగదయ్యా"

"గురూ- ఎంకటేశం! మనం కట్టపడి కూలోళ్ళుగా బతికాం. చెమటోడ్చి నాలుగు రాళ్ళు వెనకేసుకొన్నాం. కానీ ఈ చదువుకొన్నోళ్ళు వాళ్ళ తెలివితేటలతో మనల్ని ముంచారు. వాళ్ళకి ఎదురు తిరిగి మనం ఏమీ చేయలేము. అందుకని సావాసంగానే జయించాలి. ఆళ్ళ జెండాలతో ఆళ్ళనే కొట్టాలి."

"పెరుమాళ్ళూ ఇదంతా కాకుండా ఏదైనా పెద్దమనుషుల పని చెబితే చేస్తానయ్యా - ఇదంతా భయంగా ఉంది" అన్నాడు ఎంకటేశం.

"అది కావాలంటే అదీ ఉందయ్యా. రయీంద్ర భారతి కాడ రోజూ సబలు జరుగుతాయ్. ఆడకి పెద్ద పెద్ద నాయకులొస్తారు. మినిస్టర్లొస్తారు. మరి నాయకుడి తరపున మా కోటా జనం ఎల్లాలి కదా. అక్కడకి వెళ్ళే వేషం వేరు. లాల్చీ-పైజమా, లేకపోతే ఇస్త్రీ ప్యాంటూ-షర్టూ! మొహానికి పౌడరు. జుట్టు మంచిగ దువ్వుకోవాలి."

"ఆడేంది-పనీ"

"చానా సింపులు. మన నాయకుడొచ్చేటప్పుడు జేకొట్టాలి. ఎళ్ళేటపుడు జిందాబాదు. లోపల ఉన్నప్పుడు గుట్టుగా కూచోవాల. వాళ్ళేదో మాట్టాడుకొంటా ఉంటారు. పాటలు-పద్యాలు- ఉపన్యాసాలు.

అందరూ చప్పట్లు కొడితే మనమూ కొట్టాల. లేకపోతే తల ఊపుతూ కూచోవాల. ఎంతయ్యా, గంటపని! మన నాయకులు ఎళ్ళిపోయాక మందారి మంది - ఆళ్ళ గోల వాళ్ళది!"

" ఇది బాగానే ఉందే. మరి రోజూ ఉండదా. ఉన్నరోజే ఉంటుందా?" వెంకటేశం ఆసక్తిగా అడిగాడు.

" ఒకచోట అన్లేదు. ఊళ్ళో ఇట్టాటి గందరగోళం మందిరాలు బోలెడు. నీ లాంటి వాళ్ళకి రిసుకు లేని పని. అయితే రోజుకి యాభై. పాన్, బీడీ ఖర్చు పది. మొత్తం - అరవై-"

"మరి పాపం, నీకేందయ్యా లాభం"

"అర్ పిచ్చిగురూ- నా ఇలాకాలో పాతిక ఫోన్ బంకులు ఉన్నాయ్. నా కింద పదహారు స్క్వాడులు ఉన్నయ్... మొత్తం రెండువందల మంది నాపేరు చెప్పుకొని హాయిగా బతుకుతున్నారు. నేను విజిలు కొడితే చాలు పరుగెత్తుకొంటూ వస్తారు. - ఏ రకానికా రకం! వాళ్ళ వాటా వాళ్ళది; నా వాటా నాది! పదిమందికి కూడు బెడదామని ఈ వ్యాపారం చేస్తున్నానయ్యా. నా కోసం కాదు.

వెంకటేశానికి-పెరుమాళ్ళు గీతోపదేశం చేస్తున్న కృష్ణ భగవానుడిలా కన్పించాడు.

"అన్నదాత మా పెరుమాళ్ళు సారు!" అన్నాడు పి.ఏ. డోలు కొట్టినట్టు.

పెరుమాళ్ళు ఇక సభ ముగించాలనుకొన్నాడు. లేచి నిలబడ్డాడు.

సోఫాలో కూలబడి ఉన్న వెంకటేశానికి చేయి అందించాడు.

వెంకటేశం ఆ చేయి పట్టుకొని పైకి లేచాడు.

ఆ చేతికి నాలుగు బంగారు ఉంగరాలు. రంగులు చిమ్ముతున్నాయ్.

ఆ మెరుపుల ధాటికి వెంకటేశం కళ్ళు కూడా మెరవసాగాయి.

బంగారు కరచాలనం - అది.

*